క్లుప్తంగా

కేంద్ర పథకాలను సద్వినియోగించుకోవాలి



హన్వాడ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దర్పల్లి గ్రామంలో పీఎం విశ్వకర్మ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.10లక్షల పోస్టల్ బీమాను చేయించారు. బీజేపీ నాయకులు రఘు రాంలుగౌడ్, గోపాల్, వెంకటయ్య, కిష్టయ్య, సురేందర్‌గౌడ్, మధు, గోవర్దన్, వెంకటేష్, చందు, శేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి



దేవరకద్ర: ఆటో వర్కర్స్‌కు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీయూసీఐ జిల్లా నాయకుడు సాంబశివుడు డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకద్ర బస్టాండ్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ సమస్యలపై పోస్టర్ విడుదల చేశారు. శనివారం జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు ఆటో యూనియన్ నాయకులు సికిందర్, శ్రీను, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్ తగదు

జడ్చర్ల: ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం తగదని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య పేర్కొన్నారు. జడ్చర్లలో పోలీసులు ముందస్తుగా ఆయనతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల తీరుపై బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ముడా మాజీ డైరెక్టర్ ఇమ్ము, నాయకులు శంకర్‌నాయక్, నాగిరెడ్డి, లక్ష్మణ్, తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకుని అనఅనంతరం వదిలిపెట్టారు.

శివజగదీశ్‌కు అభినందనలు



జడ్చర్ల టౌన్: పట్టణానికి చెందిన శివజగదీశ్ గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టా ప్రకటించడంపై శుక్రవారం పలువురు అభినందనలు తెలిపారు. ఓయూ ప్రొఫెసర్ చెన్నకృష్ణారెడ్డి పర్యవేక్షణలో 'న్యూమరికల్ అనాలసిస్ ఆఫ్ బౌండరీ లేయర్ ఫ్లోహీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ క్యారెక్టర్ స్టిక్స్ ఆన్ నాన్ న్యూబోరియన్ నాను ఫ్లూయిడ్ ఓవర్ ఏ స్ట్రెస్సింగ్ షీట్' అనే అంశంపై జగదీశ్ సమర్పించిన వ్యాసానికి డాక్టరేట్ లభించింది.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కోస్గి: మండలంలోని నాచారం కేజీబీవీలో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టు భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడిందని, అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఓ స్వాతి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థానికతతో పాటు బీపెడ్ చేసిన అభ్యర్థులు సంబంధిత విద్యా ధృవీకరణ పత్రాలతో ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుంచి మార్చి 2025 వరకు పని చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను నాచారం కేజీబీవీలో అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు ఎస్‌ఓను 63017 80349 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రైతులకు అవగాహన

మద్దూరు: వ్యవసాయ చట్టాలపై జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దోరేపల్లి రైతువేదికలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కౌన్సిలర్ లక్ష్మీపదిగండు, అసిస్టెంట్ డిఫెన్స్ నాగేశ్వరి విత్తనాల కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలు, పురుగు మందుల చట్టంపై వివరించారు. రైతులు విత్తనాలు, పురుగు మందుల వల్ల నష్టపోతే ఏ విధంగా పరిహారం పొందాలో వివరించారు. రైతులు పంటమార్పిడి, నేలను సారవంతం చేసుకోవడం, అధిక దిగుబడులు సాధించడంపై ఏఓ రామకృష్ణ అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు పరిశీలించారు. ఏఈఓ శ్వేత, ఎఫ్‌బీఓ సంఘం సీఈఓ దశరథ్‌నాయక్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు..



మహబూబ్‌నగర్: కాంగ్రెస్ కార్యాలయంలో ..



మహబూబ్‌నగర్ విద్యుత్ భవన్‌లో..

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

● పలువురి ఘన నివాళి



మహబూబ్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులు వెలిగించి..



మహబూబ్‌నగర్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, తదితరులు



దేవరకద్రలో..



భూత్పూర్ చౌరస్తాలో..



చిన్నచింతకుంట పర్దిపూరంలో..

సాక్షి నెట్‌వర్క్: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా మండలాల్లో, గ్రామాల్లో నాయకులు, అభిమానులు అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

● మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● అడ్డాకుల ఎమ్మార్సీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. బస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు.

● చిన్నచింతకుంటలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఎస్ వెంకటేష్, మహిమూద్, జిజిపాల్, ఎస్



అడ్డాకులలోని ఎమ్మార్సీ కార్యాలయంలో..

శేఖర్, పి.యాదగిరి, వెంకటయ్య పాల్గొన్నారు.

● నవాబుపేటతో పాటురుద్రారం, కారుకొండ, పోమాల్, దయాపంతులపల్లి, లింగంపల్లి గ్రామాల్లో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. బంగ్లరవి, యాదయ్య, రాంచంద్రయ్య, నర్సింహులు, శ్రీ నివాస్, రుద్రారం రవి, గోపాల్ ఉన్నారు.

● మిడ్జిల్‌లో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

● దేవరకద్ర పాత పంచాయతీ భవనం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శరత్, మాజీ మార్కెట్ చైర్మన్ అంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజు, చంద్రశేఖర్, ప్రదీప్, బి.రాజు, బాలు, వాసు, బాలకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

● భూత్పూర్, అమిస్తాపూర్, తాటిపర్తి, మద్దిగట్ల, పోతులమడుగు, తాటికొండలో అంబేడ్కర్ విగ్రహాలకి పూలమాలలువేసి అధికారులు, నాయకులు నివాళులర్పించారు. నర్సింహులు, రత్నయ్య, ప్రేమ్ కుమార్, యాదయ్య, ఎల్లప్ప, గోపాల్ ఉన్నారు.

● విద్యుత్ భవన్‌లో విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగు సంక్షేమ సంఘం ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

● జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డపై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● మహబూనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ ర్ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాండురంగారెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, కొండయ్య, చెన్నప్ప, నాగరాజు, రమేష్, కరుణాకర్, హరికృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● జిల్లా కోర్టు నుంచి న్యాయవాదులు ద్విచక్ర వాహన ర్యాలీని అంబేడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించి ఆ తర్వాత చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి న్యాయవాదులు కృష్ణ, రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, జావేద్, నర్సింహులు, ఆడమ్స్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



అడ్డాకులలో అంబేద్కర్ విగ్రహం వద్ద..



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న నాయకులు



గండేడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి..



మహమ్మదాబాద్ మండల కేంద్రంలో..

జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత



మహబూబ్‌నగర్ క్రీడలు: కరాటేలో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత అన్నారు. డెక్కన్ అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 8న హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ఇండోర్ స్టేడియంలో జరిగే మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో విద్యార్థులను బెక్కరి అనిత అభినందించారు. పీఆర్‌టీయూ మహబూబ్‌నగర్ అర్బన్ అధ్యక్షుడు మహ్మద్ అతహర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రస్తుతం మంచి ఆరోగ్యం కంటే ఏదిలేదన్నారు. కింగ్‌షోటోకాన్ ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ, చీఫ్ ప్యాట్రన్ లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బాలు మహేందర్, తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకుడు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యం



బిలియంట్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మహమ్మదాబాద్: విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యమని బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ చెన్నారెడ్డి, డైరెక్టర్లు హన్మంతురెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీవీపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

● ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌గౌడ్



స్ప్రేయర్లను పంపిణీ చేస్తున్న బీవీపీ ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: కార్పొరేట్ సంస్థల సహకారంతో భారత్ వికాస్ పరిషత్(బీవీపీ) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డి.సతీష్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో శుక్రవారం బీవీపీ ఆధ్వర్యంలో రైతులకు పవర్ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. సమగ్ర గ్రామ వికాస్ ప్రాజెక్టు కింద పేద రైతులకు 10 పవర్ స్ప్రేయర్లను ఆదామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో అందించినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు. బీవీపీ తెలంగాణ ప్రాంత సలహాదారులు జి.పాండురంగం, వీర ప్రతాప్, ప్రాంత ఎన్విరాన్‌మెంట్ కన్వీనర్ కల్పన, ఎస్.భూషణ్‌పాండే, రమేష్ చందర్, వీఎస్ఆర్‌కే.ప్రసాద్, చంద్రుడు, వెంకటేశ్వరగుప్త, యతిరాజాచారి, ఆదామ ఎండి యూ.చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, నారాయణగౌడ్, కిషోర్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, నాగేంద్రస్వామి, శంకరయ్య, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయి'



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సంఘాల ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాజస్తాన్‌లోని ఓదర్గాపై వివాదం తీసుకురావడంతో దేశవ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయని ముస్లిం సంఘాల ప్రతినిధులు అన్నారు. మిల్లీ మహజ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం క్లాక్‌టవర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవలే మజీదులు, దర్గాలపై కావాలనే వివాదాలు తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీల జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మిల్లీ మహజ్ ఛీఫ్ ప్యాట్రన్ అన్వర్‌పాష, కన్వీనర్ తఖీ హుస్సేన్, కోకన్వీనర్లు మిర్జా ఖుద్దూస్‌బేగ్, హాఫిజ్ ఇద్రీస్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాదీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఆయా పార్టీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు మోసీన్‌ఖాన్, సాదతుల్లా హుస్సేని, తయ్యబ్ బాష్వార్, అబ్దుల్లా సున్నీ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్



మిడ్జిల్: మండలంలో దుందుభీ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు తెలిపారు. శుక్రవారం వాగులో నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది. వారు అక్కడికి చేరుకొని వాడ్యాల గ్రామానికి చెందిన రవితేజ, భాస్కర్‌లకు చెందిన ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేశాక ఆన్‌లైన్ చేయాలి

నవాబుపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్కడి సిబ్బంది రైతుల నుంచి ధాన్యం కొన్న వెంటనే ఆన్‌లైన్ చేయాలని మండల వ్యవసాయాధికారి కృష్ణకిషోర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం కొన్న వెంటనే రైతు పేరున ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. లేకుంటే వారికి ధాన్యం బిల్లులు రావని అన్నారు. మండలంలో 5 మహిళా సంఘాల ద్వార, 5 సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.

భక్తి శ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు



భూత్పూర్‌లో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు, భక్తులు

భూత్పూర్: మండల కేంద్రంలో సాగే పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం విగ్రహాల ఊరేగింపు, కలశ పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో గ్రామ పెద్దలు, మహిళలు కలషాల ఊరేగింపుతో జాలాది వాసం, హోమాద్రి కార్యక్రమాలు చేశారు. యానగుంది గురూజీ మల్లికార్జున స్వామి హిరేమఠ్ నేతృత్వంలో శివాలయ వేద పండితుడు శివ మంజునాథస్వామి, హన్వాడ శివ పరమేశ్వర స్వామి, కర్నకోట రాజశేఖర్ స్వామి వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు.

సీఎం కప్ టోర్నీని విజయవంతం చేద్దాం



జీహెచ్‌ఎంలు, పీడీలతో సమీక్ష నిర్వహిస్తున్న జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

● జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: మండల కేంద్రంలో ఈనెల 10, 11న నిర్వహించే సీఎం కప్–24 టోర్నీని విజయవంతం చేద్దామని జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీఓ చాంబర్‌లో ఎంఈఓ, జీహెచ్‌ఎంలు, పీడీలతో టోర్నీపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థాయి పంపించాలని సూచించారు. అలా మండల నుంచి జిల్లా స్థాయికి క్రీడాకారులను పంపిస్తారని తెలిపారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఎంఈఓ మంజులాదేవి, గెజిటెడ్ హెచ్‌ఎంలు, పీడీలు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్–2024ను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కరుణశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామస్థాయిలో ఈనెల 7, 8వ తేదీల్లో రెండు రోజుల పాటు విద్యార్థులకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు 10, 11, 12వ తేదీల్లో మండల స్థాయి పోటీలు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం ఆయా పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని కోరారు. ఎంఈఓ కృష్ణయ్య, పీఈటీలు పాల్గొన్నారు.

సీఎం కప్ సన్నాహక సమావేశం

అడ్డాకుల: మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం సీఎం కప్ పోటీల నిర్వాహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ కురుమూర్తి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంలు, పీడీలతో సమావేశం నిర్వహించి పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. మండల స్థాయిలో 10, 11, 12వ తేదీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ కురుమూర్తి తెలిపారు.

పకడ్బందీగా నిర్వహిస్తాం..

మిడ్జిల్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవం సందర్భంగా నేటి నుంచి రెండు రోజుల పాటు సీఎం కప్ పోటీలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి వెంకటేష్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పంచాయతీ కార్యదర్శుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

గండేడ్/మహమ్మదాబాద్: ఉమ్మడి గండేడ్, మహమ్మదాబాద్ మండలాల్లోని గ్రామాల్లో శనివారం నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దేవన్న తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయులు



ఎంఈఓకు వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

జడ్చర్ల టౌన్: విద్యాశాఖ సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద డీఈఓపీలు, సీఆర్‌పీలు, ఐఈఆర్‌పీలు, పీటీలు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమానికి ఎంఈఓ మంజులాదేవి, జీహెచ్‌ఎంలు, ఫిజికల్ డైరెక్టర్లు సంఘీభావం తెలిపారు. సమగ్రశిక్షా ఉద్యోగుల హక్కుల సాధనకు మద్దతు తెలుపుతున్నట్లు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నాయక్, డీఈఓ శ్రీనివాస్, సీఆర్‌పీ వచ్యానాయక్, ఐఈఆర్‌పీ సునీత, పీటీఐ అశోక్, నిర్మల, ప్రభావతమ్మ, లావణ్య పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

అడ్డాకుల: సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లోని పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు శుక్రవారం మధ్యాహ్నం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంఈఓ కురుమూర్తి, రాజేశ్వర్‌రెడ్డికి సమ్మె నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో శివశంకర్, చెన్నయ్య, మంజుల, భాస్కర్, శివపార్వతి, కవిత, మాధవి తదితరులున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కోయిల్‌కొండ: కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఎంఈఓ వెంకటాజీకి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 10వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు వారు నోటీసు ఇచ్చారు. ఆసంఘం జిల్లా అధ్యక్షుడు హర్షకుమార్, కార్యదర్శి శంకర్‌యాదవ్, సీఆర్‌పి వెంకటేష్, శ్రీవాణి, మంజులా, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.